మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 205
పేజీలు : 3
సోమవారం 23 ఫిబ్రవరి, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసేజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper.www.tmedia.net.in





## మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ...
# పూర్తి చేస్తాం

- దేవాదుల ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- పనుల పురోగతిపై అధికారులతో చర్చ

**టీ మీడియా,ఫిబ్రవరి22,ములుగు :** గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు వివాదమే ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్?పై ఆయన పలు విమర్శలు గుప్పించారు.వచ్చే రెండు మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేయడం వల్ల మిగతా వాటికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉందని తెలిపారు. రూ.6వేల కోట్ల అంచనాతో మొదలుపెట్టిన దేవాదుల ప్రాజెక్టు ఇవాళ రూ.18 వేలకోట్ల నిధులు అవసరమైన స్థితికి చేరుకుందన్నారు. అన్ని ప్రాజెక్టులపై సమీక్ష చేసి పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలన్నారు.

### నీళ్ల విషయంలో రాజకీయాలొద్దు

మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం నిరుపయోగమైనా అత్యధికంగా వరి దిగుబడి వస్తోందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో చర్చించామని చెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారని, తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వివరించారు. పదేళ్లు వాళ్లేం చేశారో ఈ ప్రభుత్వం ఏ చేసిందో సభలో చర్చిస్తామన్నారు. ప్రతిపక్షం వారు సూచనలు చేస్తే మేం స్వీకరిస్తామన్న రేవంత్ రెడ్డి జలాల విషయంలో ఏపీకి సహకరిస్తున్నామనేది పూర్తిగా అసంబద్ధమని తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దామని ప్రజలు, నీళ్ల విషయంలో కాదని ఆయన హితవు పలికారు. పలు ఎన్నికల్లో తీర్పు చూసిన తర్వాతైనా బీఆర్ఎస్ నేతలు మారకపోవటం విచారకరమన్నారు. ఆ పార్టీని మళ్లీ గెలిపించకపోవడం ప్రజల తప్పునట్లుగా వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఓటు వేసిన ప్రజలను బహిష్కరించినట్లు చేయటం సరికాదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజలను తప్పుపట్టడం మానేసి విజ్ఞతగా వ్యవహరించాలని హితవు పలికారు.

### సామరస్యంగా పరిష్కరించుకుంటాం

సీఎం కుర్చీ అనేది ప్రతిసారి వారసత్వంగా దక్కదని రేవంత్ రెడ్డి అన్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున ప్రజలు అవకాశం ఇచ్చారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను గాలికి వదిలేయమని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిపుణుల సూచన ప్రకారం మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తామని వెల్లడించారు. విపక్షం అసెంబ్లీకి వచ్చి గోదావరి జలాలపైసూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు. ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నామని వెల్లడించారు.

## మావోయిస్టు పార్టీకి
# ఎదురుదెబ్బ



### అగ్రనేతల లొంగుబాటు

**టి మీడియా ,ఫిబ్రవరి 22 , హైదరాబాద్ బ్యూరో :**
నక్సలిజాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మాతో పాటు చాలా మందిని మట్టుబెట్టాయి భద్రతా బలగాలు. ఈ నేపథ్యంలో పలువురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఆపరేషన్ కగార్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. అగ్రనేతలు లొంగిపోయారు.మావోయిస్టు పార్టీ టాప్ కమాండర్ దేవ్ అలియాస్ తిప్పిరి తిరుపతి సరెండర్ అయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడు రాజిరెడ్డి సహా 16మందితో కలిసి ఆయన తెలంగాణ సిట్ ముందు లొంగిపోయారు. మార్చి 31 నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామన్న కేంద్రం.. దేవ్, రాజిరెడ్డి టార్గెట్గా ఇటీవల ఆపరేషన్ కగార్-2 చేపట్టింది. ఈక్రమంలోనే వారిద్దరూ లొంగిపోయారు. 2 రోజుల్లో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు.దేవ్ జీ... అలియాస్ తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లాలోని అంబేద్కర్ నగర్‌లోని కోరుట్ల పట్టణానికి చెందినవాడు. అతని తండ్రి పేరు వెంకట్ నర్సయ్య, మాల కులానికి చెందినవాడు. అతను 1983లో మావోయిస్టు ఉద్యమంలో చేరి క్రమంగా ఉన్నత స్థానానికి ఎదిగి దక్షిణ భారత జోన్ ఆపరేటర్‌గా పనిచేశాడు. తిరుపతి పేరు జాతీయ దర్యాప్తు సంస్థ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉంది, పార్టీ లోపల అతన్ని సంజీవ్, చేతన్, రమేష్, సుదర్శన్, దేవన్న అని పిలుస్తారు.అతను పార్టీ భూగర్భ సైనిక ప్రచురణ అయిన అవామి జంగ్‌ను సవరించాడు. తిరుపతి, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌లో సీనియర్ సభ్యుడు. దంతెవాడలో ఏప్రిల్ 2010లో జరిగిన మావోయిస్టు దాడిలో 74 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ల హత్యకు తిరుపతి ప్రధాన సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు. నంబల కేశవరావు మరణం తరువాత , తిరుపతి సెప్టెంబర్ 2025లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

# హైస్పీడ్ మెట్రోను
## ప్రారంభించిన ప్రధాని మోదీ

### కాంగ్రెస్ నీచ రాజకీయాలు చేస్తోందని విమర్శ



**టీ మీడియా ఫిబ్రవరి 22,ఢిల్లీ బ్యూరో:**
దిల్లీలో నిర్వహించిన ప్రపంచస్థాయి ఏఐ సదస్సును కాంగ్రెస్ పార్టీ మురికి, సిగ్గులేని రాజకీయాలకు వేదికగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శనలు చేయడంపై స్పందించిన మోదీ, దేశానికి ఆ పార్టీ నిజస్వరూపం తెలుసని, మళ్లీ బట్టలు విప్పాల్సిన అవసరం ఏంటని వ్యాఖ్యానించారు. ఆదివారం ఉత్తర్?ప్రదేశ్?లోని మేరఠ్ మెట్రో, నమో భారత్ కారిడార్‌ను ప్రారంభించారు. అలాగే రూ. 12,930 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

### కుంభకోణాల వల్లే అభివృద్ధి జరగలేదు

కాంగ్రెస్- సమాజ్‌వాదీ పాలనలో మౌళికసదుపాయాల కుంభకోణాల వల్ల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని మోదీ వివరించారు. మెట్రో సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో మెట్రో సేవలు 5 నగరాలకే పరిమితమై ఉండేవని, ఇప్పుడు అవి 25 నగరాలకు పైగా విస్తరించాయని వివరించారు. బీజేపీ వచ్చాక శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని, స్థానికులు సహా పెట్టుబడిదారుల్లో అవి విశ్వాసాన్ని నింపాయన్నారు. కుంభకోణాలను ఆపడమే కాకుండా దేశాన్ని స్వావలంబన మార్గంలో ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. ప్రజలకు సౌకర్యవంతమైన సదుపాయాలను అందిచడమే లక్ష్యంతోనే గత 11 సంవత్సరాలుగా బీజేపీ పని చేసిందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే మెట్రోల సేవలు డజన్ల కొద్దీ నగారలను చేరుకున్నాయని అన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద మెట్రోట్రైన్ నెట్వర్క్‌ను కలిగి ఉందని ప్రధాని మోదీ అన్నారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి ఈ మేరఠ్ మెట్రో, నమో భారత్ రైళ్లను ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో తొలిసారి 120కిలోమీటర్ల వేగంతో ప్రారంభమైన మెట్రో సర్వీసు ఇది. హైస్పీడ్ ఇంటర్‌సిటీ ప్రయాణం ఉద్యమానికి ఈ చర్య కీలక ముందడుగు కానుంది. ఈ సందర్భంగా 82 కిలోమీటర్ల దిల్లీ మీరట్ నమో భారత్ కారిడార్‌ను ప్రధాని జాతికి అంకితం చేశారు. భారత్‌లోని తొలి నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ సెక్షన్‌లను ప్రారంభించారు. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో నమో భారత్ భారత తొలి ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ. అలాగే రూ.12,930 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. రైళ్లను ప్రారంభించిన తర్వాత ఉత్తర్?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మోదీ మేరఠ్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో పర్యటించారు. మెట్రోలో ఉన్న విద్యార్థులు, అధికారులతో ప్రధాని ముచ్చటించారు.



# దంచికొట్టిన వర్షం
### క్షణాల్లో జలమయంగా మారిన రోడ్లు

**టీ మీడియా,ఫిబ్రవరి22,కొమురంభీం:** జిల్లాలో ఒక్కసారిగా మారిన వాతవరణంతో జనం ఉక్కిరిబిక్కిరయ్యారు. సడెన్‌గా భారీ వర్షం కురవడంతో జనం పరుగులు తీశారు. ఫిబ్రవరి 22న మధ్యాహ్నం జిల్లాలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. అకాల వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు సూర్యుడు సుర్రుమంటున్న సమయంలోనే మరో వైపు వరుణుడు జోరు వాన కురిపించడంతో విచిత్ర వాతవరణంతో జైనూరు వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మరోవైపు తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు అకాల వర్షాల కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల మోస్తారు వర్షాలు పడతాయని వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్ పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అకాల వర్షాల ప్రభావంతో ఉష్ణోగ్రతలో భారీ హెచ్చు తగ్గులు ఉండే అవకాశం ఉందని సూచించింది .వచ్చే వేసవిలో ఈ ఏడాది రికార్డ్ స్థాయి ఉష్ణోగ్రతలు మార్చి మొదటి వారంలోనే నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం మధ్యాహ్నం 30 నుంచి 35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని. మరో వారం రోజుల్లో ఈ ఉష్ణోగ్రత మరో మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది వాతవరణ శాఖ.



# శ్రీవారి భక్తులకు అదిరిపోయే న్యూస్
### ఇక నుంచి నేరుగా వెళ్లొచ్చు

**టీ మీడియా ,ఫిబ్రవరి 22,తిరుమల:**
శ్రీవెంకటేశ్వరస్వామిని నిత్యం లక్షలాది మంది దర్శించుకుంటూ ఉంటారు. ఎప్పుడూ భక్తులతో శ్రీవారి ఆలయం, మాడవీధులు కళకళలాడుతూ ఉంటాయి. కొండపైకి శ్రీవారి దర్శనం కోసం లక్షల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఇక తిరుపతికి బస్సు, రైలు, విమాన మర్గాల ద్వారా దేశంలోని నలుమూలల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. తిరుపతికి చేరుకున్న ఇక్కడ నుంచి బస్సులు, వెహికల్స్ ద్వారా రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకుంటారు. ఇప్పటికే తిరుపతికి అనేక రైళ్లు నడస్తోండగా.. విమాన సర్వీసులు కూడా అందుబాటులో ఉంటాయి. ఇక ఇక్కడ నుంచి బస్సులు వివిధ నగరాలకు సర్వీసులు అందిస్తున్నాయి.ఈ క్రమంలో తిరుమల శ్రీవారి భక్తుల కోసం మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

మిగతా 3లో..

### ఎన్నికల కమిషనర్లతో
# రౌండ్ టేబుల్
### -న్యూఢిల్లీలోని భారత్ మండపంలో

**టీ మీడియా ,ఫిబ్రవరి 22,న్యూఢిల్లీ :** ఈసీఐ (భారత ఎన్నికల సంఘం ) రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల తో ఫిబ్రవరి 24 (మంగళవారం)న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జాతీయ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశం 27 సంవత్సరాల తర్వాత నిర్వహించబడుతోంది. గత సమావేశం 1999 సంవత్సరంలో జరిగింది.కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఎన్నికల కమిషనర్లు డా. సుఖ్బీర్ సింగ్ సాంధు, డా. వివేక్ జోషి సమక్షంలో సమావేశం జరుగనుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు తమ న్యాయ, సాంకేతిక నిపుణులతో కలిసి పాల్గొంటారు. అలాగే 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.ఎన్నికల ప్రక్రియలు, లాజిస్టిక్స్ విషయాల్లో ఈసీఐ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ఈ రౌండ్ టేబుల్ సమావేశం ప్రధాన లక్ష్యం. ఈ చర్చలు ఆలోచనల మార్పిడికి వేదికగా నిలిచి, ఎన్నికల నిర్వహణలో సహకార సమాఖ్య భావనను బలోపేతం చేయనున్నాయి.ఒక రోజు పాటు జరిగే ఈ సమావేశంలో సాంకేతికత వినియోగం, ఈవీఎంలు ఓటరు జాబితాలు, ఎన్నికల ప్రక్రియలను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి.కమిషన్ సీనియర్ అధికారులు ఇటీవల ప్రారంభించిన డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఎన్నికల సేవలను సులభతరం చేసే దాని సామర్థ్యంపై ప్రదర్శనలు ఇస్తారు. ఈవీఎంల బలమైన నిర్మాణం, పారదర్శకత, భద్రతా చర్యలపై కూడా ప్రత్యేకంగా వివరణలు ఇవ్వబడతాయి.రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఓటర్ల అర్హతలపై, ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950కి అనుగుణంగా తులనాత్మక విశ్లేషణ ప్రదర్శన కూడా ఉంటుంది. ఈ ప్రదర్శన ఓటరు జాబితాల సిద్ధీకరణకు సంబంధించిన చట్టపరమైన వ్యవస్థలపై అవగాహన పెంచుతుంది.రాష్ట్ర చట్టాల ప్రకారం ఏర్పాటుచేయబడ్డాయి. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ఆధారంగా వీటికి అధికారం ఉంది. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం, ఓటరు జాబితాల సిద్ధీకరణపై పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ అధికారాలు రాజ్యాంగంప్రకారం ఈ కమిషన్లకు ఇవ్వబడ్డాయి.



# శ్రీనివాస్‌ది హత్యే..

- కేసును చేధించిన పోలీసులు



**టీ మీడియా ,ఫిబ్రవరి 22,కూసుమంచి:**
రచయిత, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసులో మిస్టరీ వీడింది. ఇది రోడ్డు ప్రమాదం కాదని, ఆర్థిక లావాదేవీల వివాదం నేపథ్యంలో జరిగిన సుపారీ హత్య అని పోలీసులు స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు వద్ద జరిగిన కారు ప్రమాదంలో శ్రీనివాస్ మృతి చెందారు. అయితే కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నాలుగు స్పెషల్ టీమ్స్‌తో దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ తిరుపతి రెడ్డి వివరాలు వెల్లడించారు. శ్రీనివాస్‌కు "బొగ్గుల" పేరుతో జీఎస్టీ లైసెన్స్ ఉంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు వేణు మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ ఇద్దరూ సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మళ్లీ పరిచయం ఏర్పడింది. వేణు మాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' అనే కంపెనీ స్థాపించి సబ్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. శ్రీనివాస్‌కు ఉన్న జీఎస్టీ లైసెన్స్‌ను ఉపయోగించి ఫేక్ ఇన్వాయిసులు, సేల్స్ ఫైల్ చేసి లాభాలు పొందవచ్చని వేణు మాధవ్ సూచించినట్లు పోలీసులు తెలిపారు. తన లైసెన్స్ వినియోగానికి 50 శాతం లాభం ఇవ్వాలని శ్రీనివాస్ కోరాడు. 2022 నుంచి 2025 వరకు జీఎస్టీ ఫైలింగ్ ద్వారా సుమారు రూ.90 లక్షల లాభం వచ్చినట్లు గుర్తించారు. లాభాల పంపకం విషయంలో ఇద్దరి మధ్య వివాదం చెలరేగింది. ఇదే సమయంలో జీఎస్టీ మోసానికి సంబంధించి శ్రీనివాస్‌కు నోటీసులు రావడంతో వివాదం మరింత తీవ్రమైంది.తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తానని నమ్మించి శ్రీనివాస్‌ను హైదరాబాద్ నుంచి కారులో తీసుకెళ్లారు. నకిరేకల్ -- జనగామ మార్గంలో కత్తులు, ఐరన్ రాడ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం పాలేరు రిజర్వాయర్‌లో కారుతో పాటు శ్రీనివాస్‌ను పడేసి రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఫోన్ సిగ్నల్స్, సాంకేతిక ఆధారాలతో పోలీసులు కేసును ఛేదించారు. ప్రధాన నిందితుడు వేణు మాధవ్ రెడ్డి సుపారీ గ్యాంగ్‌కు రూ.5 లక్షలు ఇచ్చి హత్య చేయించినట్లు తేలింది. ఈ కేసులో వేణు మాధవ్ రెడ్డి, కోటేశ్వరరావు, షేక్ హఫీజ్, అజ్మత్ అలీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య వెనుక ఎలాంటి రాజకీయ కారణాలు లేవని, కేవలం ఆర్థిక లావాదేవీల వివాదమే కారణమని ఏసీపీ స్పష్టం చేశారు.



# జూబ్లీహిల్స్‌లో లగ్జరీ కారు బీభత్సం

- పలువురికి తీవ్ర గాయాలు

**టి మీడియా ,ఫిబ్రవరి 22 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఇవాళ (ఆదివారం) మధ్యాహ్నం ఓ ఫెరారీ స్పోర్ట్స్ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటి అవతలి రోడ్డులోకి దూసుకెళ్లింది. ఎదురుగా వస్తున్న కార్లు, బైకులను ఢీకొట్టింది. జూబ్లిహిల్స్ రోడ్ నెం.45 లో నటుడు నందమూరి బాలకృష్ణ నివాసం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదం కారణంగా పలు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా పడిపోవడంతో రోడ్ నెం.45లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.ప్రమాదంవల్ల రోడ్ నెం. 45 నుంచి కేబుల్ బ్రిడ్జి వైపు, అదేవిధంగా కేబుల్ బ్రిడ్జి నుంచి రోడ్ నెం.45 వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వాహనదారులు ఈ మార్గాలను తప్పించి ప్రత్యామ్నాయ రూట్లలో ప్రయాణించాలని పోలీసులు సూచించారు. కాగా ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యువతిపై ప్రియుడు అమానుషం

- శానిటైజర్ పోసి నిప్పంటించాడు



**టి మీడియా ,ఫిబ్రవరి 22 ,ఢిల్లీ బ్యూరో :**
హరియాణాలో దారుణం జరిగింది. 19 ఏళ్ల యువతిపై సహజీవనం చేస్తున్న యువకుడు దారుణంగా దాడి చేశాడు. ఆమె ప్రైవేటు భాగాలపై శానిటైజర్ పోసి నిప్పంటించాడు. అంతేకాకండా కాళ్లపై కత్తితో దాడి కూడా చేశాడు. దీని గురించి ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, త్రిపురకు చెందిన 19 ఏళ్ల యువతి గురుగ్రామ్?లోని ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయంలో బీఎస్సీ బయోటెక్నాలజీ చేస్తోంది. సెక్టార్ 69లో పీజీలో ఉంటుంది. 2025 సెప్టెంబర్?లో ఓ ఆన్?లైన్ యాప్? ద్వారా దిల్లీలోని నరేలా నివాసి శివమ్?తో పరియం ఏర్పడింది. తర్వాత వారు తరచుగా కలుసుకోవడం ప్రారంభించారు. కిద్ది కాలానికే వారి మధ్య ప్రేమ మొదలైంది. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుని కలిసి నివసించడం ప్రారంభించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే శివమ్, తనపై అనుమానాలు పెంచుకుని, శారీరక-- మానసిక హింసకు పాల్పడినట్లు ఆమె వాంగ్మూలంలో పేర్కొంది.

**పెళ్లి విషయంపై వాగ్వాదం- శానిటైజర్ పోసి**
అయితే ఫిబ్రవరి 16న రాత్రి సమయంలో పెళ్లి గురించి ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని యువతి తన వాంగ్మూలంలో తెలిపింది. ఆ తర్వాత శివమ్ లోహపు సీసాతో దాడి చేసి, గోడలకు, ఫర్నిచర్‌కు తలను కొట్టాడని వెల్లడించింది. మట్టి కుండతోనూ దాడి చేశాడని బాధితురాలు తెలిపింది. అంతేకాకుండా శానిటైజర్?ను ప్రైవేటు భాగాలపై పోసి నిప్పంటించడానికి ప్రయత్నించాడని వాపోయింది. ఆ తర్వాత కత్తితో కాళ్లపై గాయపరిచాడని జీవితాంతం నడవలేని విధంగా చేస్తానని బెదిరించాడని ఆమె ఆరోపించింది. తన నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది.దాడి జరిగిన రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 18 రాత్రి ఆ యువతి శివమ్ నిద్రపోయిన తర్వాత అతని ఫోన్? నుంచి తన తల్లికి మెసెజ్? పంపింది. 'మీరు నన్నుసజీవంగాచూడాలనుకుంటే వచ్చి కాపాడండి' అని మెసేజ్ వివరించింది. వెంటనే బాధితురాలి తల్లి అత్యవసర హెల్ప్‌లైన్ 112 కు కాల్ చేయగా, గురుగ్రామ్ పోలీసులు అక్కడికి చేరుకుని బాధితురాలిని రక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం దిల్లీ ఆస్పత్రికి తరిలించారు. ఆమె కొంచెం కోలుకున్న తర్వాత పూర్తి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

- టీచర్స్ హెల్పర్స్ తరపున ఎమ్మెల్యేకు వినతి



**టి మీడియా ,ఫిబ్రవరి 22, వనపర్తి ప్రతినిధి, :**
అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తరపున అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ ప్రతినిధులకు ఎమ్మెల్యే సమయం సమయం ఇవ్వడంతో వారి సమస్యలపై చర్చించారు. మేనిఫెస్టో ఇచ్చిన హామీలు కనీస వేతనం కోసం సీఎంతో బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. టీచర్స్ హెల్పర్స్ పోస్టులు ఖాళీగా ఉన్న ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకై కృషి చేస్తానని అన్ని సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దృష్టికి బిఎల్ఓ సమస్యలు తదితర సమస్యలపై మాట్లాడడం జరిగింది. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరి తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్జీవోఎస్ నాయకులు జి. పద్మ, విడి.నీరజ, వెంకటమ్మ, అలివేలు, సిఐటియు నాయకులు బి.కవిత,నిర్మల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వీలైన చోటే విడాకుల కేసు విచారణ

- హైకోర్టు స్పష్టం




**టి మీడియా ,ఫిబ్రవరి 22 , అమరావతి :**
విడాకుల కేసు విచారణను భార్యకు వీలైన చోటే ప్రాధాన్యం ఇవ్వాలని తాజాగా హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ సంబంధ వివాదాల కేసులను విచారించే ప్రదేశాలను నిర్ణయించే విషయంలో భర్తకు కలిగే అసౌకర్యం కన్నా భార్యకు కలిగే అసౌకర్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం తెలిపింది. తాము నివసించే ప్రాంతానికే విడాకుల కేసును బదిలీ చేయాలని ఇద్దరూ మహిళలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. వైవాహిక వివాదాల కేసులను ఒక కోర్టు నుంచి మరొక కోర్టుకు బదిలీ చేయాలని అభ్యర్థనలు వచ్చినప్పుడు ఇరుపక్షాల సామాజిక, ఆర్థిక స్థితిగతులతో పాటు, వారి జీవన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం పేర్కొంది. భార్యకు అనుకూలత ఉన్న ప్రాంతానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. విడాకుల కోసం తమ భర్తలు దాఖలు చేసిన పిటిషన్లను తాము నివసించే ప్రాంతంలోని న్యాయస్థానాలకు బదిలీ చేయాలి అంటూ ఇద్దరు మహిళలు చేసిన అభ్యర్థనను ధర్మాసనం అనుమతించింది. హైకోర్టు జస్టిస్ గోపాలకృష్ణారావు ఇటీవల ఈ మేరకు తీర్పును ఇచ్చారు.విడాకుల కోసం తన భర్త రేపల్లె కోర్టులో దాఖలు చేసిన పిటిషన్?ను తాను నివసిస్తున్న ఒంగోలు కోర్టుకు బదిలీ చేయాలి అంటూ ఎన్.రాజరాజేశ్వరి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు తిరుపతి కోర్టులో తన భర్త దాఖలు చేసిన పిటిషన్?ను ఆదోని కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ ఐశ్వర్య న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. ఈ 2 కేసుల్లో వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. భార్యలకు అసౌకర్యం కలిగించేందుకు దూరంగా ఉన్న ప్రదేశాల్లోని కోర్టుల్లో భర్తలు విడాకుల కేసులు దాఖలు చేశారని అన్నారు.దీంతో ఆ మహిళలు నివసించే ప్రాంతానికి సంబంధిత కోర్టులు దూరంగా ఉండటంతో రాకపోకలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ 2 కేసులకు సంబంధించి పిటిషనర్ల అభ్యర్థనను న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకున్నారు. ఆ విడాకుల కేసులను భార్యలు కోరుకున్న ప్రదేశానికి బదిలీ చేస్తూ ఆయన ఇటీవల ఉత్తర్వులు కూడా ఇచ్చారు. మరోవైపు, పిటిషనర్ల భర్తలను క్రాస్ ఎగ్జామినేషన్ తదితర ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే హాజరు కావాలని ఆదేశించవచ్చునని, సాధారణ విచారణలకు వారి హాజరు అవసరం లేదు అని ఆయన స్పష్టం చేశారు.


## కౌన్సిలర్‌కు సన్మానం



**టీ మీడియా ఫిబ్రవరి 22పెబ్బేరు:**
ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీలోనీ మూడో వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బి ఆర్ ఎస్ నేత బి టి హరిశంకర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి వారికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది అమరవీరుల కుటుంబాల వేదిక కన్వీనర్ కావలి మన్నెం పుట్ట లక్ష్మన్న మండ్ల గోకారి ఎం కె మూర్తి తదితరులు ఉన్నారు.


## దివ్యాంగుడికి ఆర్థిక సహాయం

- అందించిన ఎమ్మెల్యే



**టీ మీడియా ,ఫిబ్రవరి 22 ,పెబ్బేరు :**
ఆదివారం పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం తాండ గ్రామపంచాయతీకి చెందిన లక్ష్మణ్ నాయక్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణశీ నిలిచిపోగా తాండకు చెందిన ఉప సర్పంచ్ గోవింద్ నాయక్ చంద్రయ్య చంద్రశేఖర్ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథంతో ఆయన వెంటనే స్పందించి దివ్యాంగుడైన లక్ష్మణ్ నాయక్ ఎమ్మెల్యే వ్యక్తిగతంగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాడు దీంతో లక్ష్మణ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపాడు ఆర్థిక సాయం అందించడంతో గుమ్మడం తాండ చిన్న గుమ్మడం గ్రామస్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి




**టీ మీడియా, ఫిబ్రవరి 22,పెబ్బేరు :**
ఆదివారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామానికి చెందిన గోవిందు నాయుడు ఆహ్వానం మేరకు వారి కూతుళ్ళ పుట్టుచీర కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వాదించాడు. అనంతరం మాజీ మంత్రి పాతపల్లి నాయకులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి ,బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు భారతి ,శంకర్ నాయుడు ,జగన్నాధం నాయుడు, సాయినాథ్ ,గోవిందు నాయుడు ,సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ ,మధు ,అంజి, వెంకటేష్ ,గిరి ,పర్శరాం ,చెన్నయ్య ,వేణు మూర్తి ,పాతపల్లి నాయకులు వెంకటయ్య ,కర్ణాకర్, రామాంజి ,నరేష్ , పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల స్మారకార్థం స్థలం దానం




**టీ మీడియా, ఫిబ్రవరి,వనపర్తి బ్యూరో :**
పాలమూరు జిల్లా కేంద్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం ఘనంగా జరిగింది. ప్రపంచం లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు దాదాపు 4000 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యాసంస్థ పట్ల కృతజ్ఞతాభావం, పాత జ్ఞాపకాల పునరుద్ధరణతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడం గమనించిన పెద్దమందడి గ్రామ వాస్తవ్యుడు గుజ్జుల మాధవి అశోక్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్, పానగల్ మండలం తన తల్లిదండ్రులు కీర్తిశేషులు గుజ్జుల లక్ష్మీదేవమ్మ , గుజ్జుల పెంటయ్య స్మారకార్థం తనకు చెందిన అర్థ ఎకరా స్థలాన్ని (దాదాపు రూ.30 లక్షల విలువ గల) పాఠశాల శాశ్వత భవనం నిర్మాణార్థం దానపూర్వకంగా అందజేశారు.ఈ సందర్భంగా పాలమూరు విభాగ స్థాయి కమిటీ వనపర్తి కమిటీ సభ్యులు గుజ్జుల మాధవి అశోక్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవంతు (రిటైర్డ్ టీచర్), సత్య నారాయణ (డిగ్రీ కాలేజ్ సీనియర్ అసిస్టెంట్), అశ్విని నందకుమార్ (బిల్డర్) తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం పెద్ద మునగాళ్ చేడ్ గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామ గ్రామాన మహిళల అభివృద్ధి కోసం మహిళా సమైక్య భవనం నిర్మాణాలు చేపడతామని గ్రామాలలో మహిళా సంఘం భవన నిర్మాణాల కోసం తీర్మానాలు చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద మునగల్చేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు.గ్రామ దేవతలను పూజించడం గ్రామాల్లో గ్రామదేవతల ఆలయాలు నిర్మించడం ఎంతో శుభసూచకమని ఈ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తారని ఎమ్మెల్యే చెప్పారు.శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ అనుసంధాన తండాలో భాగ్యమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా మొట్టమొదటి సారిగా తమ తండాకు వచ్చిన ఎమ్మెల్యేకి తండావాసులు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం భాగ్యమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాకు సొంత ఇల్లు లేదని, అడవి ప్రాంతంలో ఉండే మా ఇంట్లోకి పాములు తేళు వస్తున్నాయని ఇల్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో పదేపదే మాకు ఇల్లు ఇప్పించండి అని మొరపెట్టుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని ఐదు లక్షల రూపాయలు రావడంతో తాము నూతన గృహాన్ని నిర్మించుకొని నేడు గృహప్రవేశం చేసుకుంటు న్నామని భాగ్యమ్మ తెలిపింది.నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరవుతూ ఆ ఇంటి పెద్ద కొడుకుల దంపతులకు నూతన వస్త్రాలు అందిస్తున్న వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డికి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామసులతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు తండా అభివృద్ధికి కావలసిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సంవత్సరం లోపల మీ తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో శ్రీరంగపురం మండల నాయకులు, తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలం పెద్ద మునగల్చేడు గ్రామానికి చెందిన ఆంజనేయులు లక్ష్మీల కూతురు ఉమా నిశ్చితార్థానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నిశ్చితార్థ వేడుకను ఘనంగా నిర్వహించిన పెళ్లికూతురు తల్లిదండ్రులు ఆంజనేయులు లక్ష్మీ లను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో రాజాసింగ్



**టి మీడియా ,ఫిబ్రవరి 22 ,హైదరాబాద్:**
నిర్మల్ జిల్లాకు వెళ్తున్న ఎమ్మెల్యే రాజా సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిర్మల్ జిల్లాలోని ఓలా గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి రాజా సింగ్ బయల్దేరారు. ఆదివారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లాకు వెళుతుండగా శంకరంపేట వద్ద పోలీసులు అతని కారును అడ్డగించి ముందస్తుగా అదుపులోకి తీసుకుని శంకరంపేట పోలీసు స్టేషన్ కు తరలించారు. పోలీసుల అహంకార వైఖరిని నిరసిస్తూ, ప్రజలు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యులను పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం వారిని అణచివేస్తోందని రాజా సింగ్ ఆరోపించారు. ఈ సందర్భంగా రాజా సింగ్ మాట్లాడుతూ... తెలంగాణలోని హిందూ వ్యతిరేక, శివాజీ మహారాజ్ వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఆ కార్యక్రమానికి హాజరు కాకుండా ఆపడానికి చట్టవిరుద్ధంగా నిర్బంధించిందని మండిపడ్డారు.

## గుజరాత్‌పై తెలంగాణ హాకీ జట్టువిజయం



**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**
వనపర్తి న్యూఢిల్లీలో జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ పోటీలలో అదివారం గుజరాత్ తో జరిగిన మ్యాచ్లో తెలంగాణ హాకీ జట్టు 2-0 గోల్స్ ఆదిక్యంతో విజయం సాధించింది.ఈ మ్యాచ్ లో కెప్టెన్ మన్యం యాదవ్, సాయి సుందర్ చెరో గోల్ సాధించి విజయంలో కీలకపాత్ర వహించారు. విజయం సాధించిన తెలంగాణ హాకీ జట్లను తెలంగాణ స్పోర్ట్స్ కార్యదర్శి వంశీధర్ రెడ్డి , తెలంగాణ సెక్రటేరియట్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మేనేజర్ నరేష్ కుమార్ ని కోచ్ ఆనంద్ ని గెలుపొందిన తెలంగాణ హాకీ జట్టు క్రీడాకారులను అభినందించారు. రాబోయే మ్యాచ్లో విజయం సాధించి తెలంగాణ పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు.



# ఆటల్లో ఆణిముత్యం

## క్రికెట్‌లో రాణిస్తున్న బి.శంకర్



**టీ మీడియా, ఫిబ్రవరి 22 ముదిగొండ**
ముదిగొండ మండలం ముదిగొండ గ్రామంకి చెందిన బి.శంకర్ అనే విద్యార్థి ఆటల్లో తన పేరు వినిపిస్తున్నాడు. శంకర్ ఎస్ఆర్అండ్ బిజియన్ఆర్ కళాశాలలో డిగ్రీ బీకామ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తల్లి తల్లిదండ్రులు సావిత్రి-లక్ష్మణ్. చిన్నప్పటి నుంచి క్రికెట్ ఆట మీద పట్టు సాదించి తనకంటూ చిన్న పేరు సంపాదించాలి అని చదువుకుంటూనే కాళీ సమయాలలో పనికి వెళ్తూ తన ఆటకి మెరుగు పెడుతూ వస్తున్నాడు. తనకు తన తల్లితండ్రులు ఆటలో, చదువులో వెన్నుతట్టి ప్రోత్సహం అందించారు. 27-12-2025లో జరిగిన కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ ఖమ్మం జోన్‌లో తన టీం అందరితో కలిసి ఆడిన క్రికెట్ ఆటలో విజయం సాధించి కప్ గెలిచారు. తన టీంతో కలిసి కప్ గెలవడం గర్వంగా ఉందని శంకర్ చెప్పారు. శంకర్, తన టీం మునుముందు మరింత ముందుకు వెళ్ళాలని మండల వాసులు కోరుకుంటున్నారు.

# పెళ్లికి కొద్ది క్షణాల ముందే అక్కాచెల్లెళ్లు మృతి

**టి మీడియా ,ఫిబ్రవరి 22 ,సుర్‌సాగర్ :**

ఒకేసారి ఇద్దరు అక్కాచెల్లెళ్లు అనుమానస్పద స్థితిలో మృతిచెందిన ఘటన రాజస్థాన్?లో వెలుగుచూసింది. పెళ్లికి కొద్ది క్షణాల ముందే కూతుర్లిద్దరు ఒకేసారి చనిపోవడం వారి తల్లిదండ్రులకు తీరని గుండెకోతను మిగిల్చింది. శనివారం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

**అసలేం జరిగింది**

"జోధ్‌పుర్‌లోని సుర్‌సాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మనై గ్రామంలో దీప్ సింగ్ అనే వ్యక్తి నివాసం ఉంటున్నారు. ఆయనకు శోభ, విమల అనే ఇద్దరు కుమార్తెలున్నారు. వీరిద్దరూ ఓ ప్రైవేటు స్కూలులో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. అయితే, కూతుర్లిద్దరికి మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలని తండ్రి దీప్? సింగ్? భావించారు. ఈ క్రమంలో వారికి పెళ్లి కూడా నిశ్చయం చేశారు. అయితే, ఏమైందో తెలీదు. వివాహానికి మరికొద్ది క్షణాల ముందే వారిద్దరూ అనుమానస్పద స్థితిలో మృతిచెందారు. దీంతో కూతుర్లిద్దరిని ఒకేసారి కోల్పోయిన ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యింది. శుక్రవారం రాత్రి దీప్?సింగ్? ఇంట్లో 'బందోలి వేడుక' జరిగింది. అనంతరం సోదరిమణులిద్దరు వారి గదిలోకి వెళ్లితలుపు వేసుకున్నారు. అయితే, తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో వారి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. ఇది గమనించిన వారి తల్లిదండ్రులు హుటాహుటిన వారిద్దరిని జోధ్‌పుర్‌లోని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే వారిద్దరూ చనిపోయినట్లు వైద్యులు పేర్కొన్నారు" అని పోలీసులు వెల్లడించారు.



**మేనకోడళ్ల మృతిపై అనుమానం వ్యక్తం చేసిన మేనమామ**

ఇదిలా ఉండగా, మేనకోడళ్లిద్దరూ ఒకేసారి చనిపోవడంపై వారి మేనమామ జస్వంత్ సింగ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. తన బావమరిది సోదరుల ఒత్తిడి కారణంగా, భిన్మల్‌లో మొదట జరగాల్సిన ఇద్దరు మేనకోడళ్ల వివాహం రద్దు అయ్యిందని చెప్పారు. అనంతరం వారు పోఖ్రాన్‌లోని జెమ్లా గ్రామానికి వెళ్లిపోయారని అన్నారు. అయితే, తరువాత తన సోదరిని చూడటానికి వారు తనని రానివ్వలేదని పేర్కొన్నారు. అయితే, నాలుగు రోజుల క్రితం తన సోదరి, బావ వెడ్డింగ్? కార్డు ఇవ్వడానికి ఇంటికి వచ్చారన్నారు. దీప్ సింగ్ తమ్ముడి కారణంగానే వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారని జస్వంత్ సింగ్ ఆరోపించారు.

**చెల్లెలు ఫోన్ చేసి చెప్పడంతో**

మరోవైపు, మేనకోడళ్ల మరణ వార్త గురించి తన చెల్లెలు ఉదయం 5 గంటలకు ఫోన్? చేసి చెప్పడంతో అసలు విషయం తెలిసిందన్నారు జస్వంత్? సింగ్?. వెంటనే ఇతర బంధువులతో మాట్లాడి పోలీసులకు సమాచారం ఇచ్చానని పేర్కొన్నారు. పోలీసులు ఉదయం 6 గంటలకు మనై గ్రామానికి చేరుకున్నారని చెప్పారు. మరోవైపు, రెండు మృతదేహాలు నీలం రంగులోకి మారాయని జస్వంత్ సింగ్ చెప్పారు.

**దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

మరోవైపు, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. మరణించిన ఇద్దరు సోదరీమణులు శోభ, విమల, మనై గ్రామానికి చెందినవారని వెస్ట్‌లోని అడ్మినిస్ట్రేటర్ సీపీ రోషన్ మీనా పేర్కొన్నారు. పెళ్లికి కొద్ది క్షణాలు ముందు వారిద్దరూ అనుమానస్పద స్థితిలో మృతిచెందారన్నారు. అయితే, సోదరీమణులిద్దరూ బలవన్మరణానికి పాల్పడి ఉంటారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే వారి మరణానికి అసలు కారణం తెలుస్తుందని పేర్కొన్నారు. మృతుల తల్లిదండ్రుల నంచి వాంగ్మూలం సేకరించామని చెప్పారు.

**'బందోలి' వేడుక అంటే**

రాజస్థాని వివాహ సంప్రదాయాల్లో 'బందోలి' అనేది వివాహానికి ముందు నిర్వహించే ముఖ్యమైన వేడుక. ఈ వేడుకల్లో వధువు లేదా వరుడిని అలంకరించిన గుర్రంపై కూర్చోబెట్టి ఊరేగింపుగా తీసుకువెళతారు. అందులో భాగంగా సమీపంలోని దేవాలయానికి వెళ్లి దేవుని ఆశీర్వాదాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులంతా కలిసి భోజనాలు చేసి సంగీత, నృత్య ప్రదర్శనలతో వేడుకను జరుపుకుంటారు.

# రోల్' మోడల్'గా ఏదులాపురం మునిసిపాలిటీ

- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం
- చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ

**టి మీడియా ,ఫిబ్రవరి 22, ఖమ్మం రూరల్ :**

"ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





**ఫీల్డ్‌లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత**

అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని బోర్లకు మోక్షం

- వేసవి తాపం పై ముందస్తు చర్యలు
- సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్



**టీ మీడియా ,ఫిబ్రవరి 22,తిరుమలాయపాలెం :**

ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యం లో బచ్చోడు గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు గ్రామపంచాయతీ సెక్రటరీ నిఖిల్, గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో మరమ్మతులకు నోచుకోని బోర్లకు మరమ్మతులు చేసి పునరుదించే కార్యక్రమం ప్రారంభించారు.గ్రామంలో పనిచేయకుండా ఉన్న బోర్లను గుర్తించి మోటర్లు మరమ్మతులు చేయడం పైప్ లైన్లను సరి చేయడం నీటి ట్యాంకులకు శుభ్రపరచడం వంటి వేగంగా చేపడుతున్నారు. వేసవిలో తాగిన సమస్యలు తలెత్తకుండా ప్రతి కాలనీలో సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సెక్రటరీ నిఖిల్ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ చర్యలు హర్షణీయమైన గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. వేసవి ముందే తాగునీటి సమస్యలపై దృష్టి సారించడం గ్రామ అభివృద్ధికి మంచి శుభ పరిణామం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించిన సర్పంచ్ మల్లికార్జున్..... బచ్చోడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల లక్ష్యంతో సర్పంచ్ మల్లికార్జున నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామం లో మౌలిక వసతులు అభివృద్ధి సరఫరా పారిశుద్ధ్యం రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.వేసవి తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి మరమ్మతులకు నోచుకోని బోర్లకు పునరుద్ధరించడం నీటి ట్యాంకులను శుభ్రపరచడం వంటి చర్యలు చేపట్టడం గ్రామ అభివృద్ధికి ఆయన కట్టుబాటును చూపిస్తుంది.అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చెత్త సేకరణ వ్యవస్థ వెలుగుదల పచ్చదనం పెంపు కోసం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేయడం ఆయన నాయకత్వానికి నిదర్శనం.గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పదంలో బచ్చోడు గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ సంకల్పంతో పనిచేస్తుండటం బచ్చోడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం దంపతులు

**టీ మీడియా, ఫిబ్రవరి 22, సింగరేణి (కారేపల్లి):**



కారేపల్లి మండలం పెద్దమడెంపల్లిలో ఆదివారం జరిగిన ఓణిల అలంకరణ వేడుకకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు హాజరైనారు. ఎమ్మెల్యే మేనకోడలైన సోది సింధు-కోటేశ్వరరావు కుమార్తె ఉదయ శ్రీ ఓణీల వేడుకకు హాజరైన కోరం కనకయ్య దంపతులు చిన్నారి ని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మాజీ వైస్ఎంపిపి మహేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ యదలపల్లి అనసూర్య, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు, దమ్మలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డోలారోహణ కార్యక్రమంలో డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**



హైదరాబాద్ హస్తినాపురంలో అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి మనవరాలు డోలారోహణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, భాస్కర్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సైదులు మరణం తీరని లోటు

**టీ మీడియా ,ఫిబ్రవరి 22, తిరుమలాయపాలెం:**



బీరోలు గ్రామానికి చెందిన వేల్పుల సైదులు అకాల మరణం కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు తీవ్ర విషాదంలో మించింది. ముఖ్యంగా 2000 -2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రుని కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.చిన్ననాటి జ్ఞాపకాలు కలిసి గడిపిన లక్షణాలు గుర్తు చేసుకుంటూ సైదులు కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. పూర్వ విద్యార్థులు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ 52,550 రూపాయలు బ్యాంకులో జమ చేసి బ్యాంకు పుస్తకాన్ని భార్య పిల్లలకు అందించారు.భవిష్యత్తులో పిల్లల చదువులకు అవసరాలకు ఈనిది ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం



**టీ మీడియా, ఫిబ్రవరి 22, టేక్మాల్ ప్రతినిధి:**

టేక్మాల్ మండలం సిమ్ తండా గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మంత్రి దామోదర రాజా నర్సింహా గ విన్నపం చేయగా మంత్రి నిధులు మంజూరు చేశారు.పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్, గ్రామ సర్పంచ్ దేవులిబాయి, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీమతి దానీబాయి లక్ష్మా, మాజీ సర్పంచులు --- టేక్మాల్ మాజీ సర్పంచ్ ఏ పాపయ్య, సూరంపల్లి మాజీ సర్పంచ్ బిక్షపతి, సీనియర్ నాయకుడు . ఏ సాగర్, టేక్మాల్ మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు సేవాలాల్, హరిచంద్, తారసింగ్, అలాగే సిమ్ తండా నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.


# రాజ్యసభ సీటు చిన్నారెడ్డికి కేటాయించాలి

- 40 ఏళ్లు పైగా పనిచేసినకాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, ఫిబ్రవరి 22, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ నుంచి రాజ్యసభ రేస్‌లో ఉన్న నాయకులు ఎవరు? ఉన్న రెండు సీట్లలో ఒకటి ఆల్రెడీరిజర్వ్అయిపోయిందన్నది అంటున్నారు నిజమేనా? అదే నిజమైతే ఎవరి కోసం రిజర్వ్ చేశారు? మిగిలి ఉన్న ఒక్క సీటు కోసం ఎంతమంది పోటీ పడుతున్నారు? ఎవరి అడ్వాంటేజ్ ఏంటి? అసలు ఢిల్లీ పెద్దల మనసులో ఏముంది? తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. సహజంగానే ఆశావహుల ట్రయల్స్ మొదలైపోయాయి. కాంగ్రెస్ నేతలు ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ మొదలెట్టేశారు. అధిష్టానం దగ్గర ఇటీవల జరిగిన తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంలో కూడా రాజ్యసభ ఎన్నికలపై చర్చ జరిగినట్టు తెలిసింది. ప్రస్తుతం ఖాళీ అయిన రెండు సీట్లలో ఒకటి కచ్చితంగా అధిష్టానం కోటాలోకి వెళ్తుంది. ఆ లెక్కన చూస్తే ప్రస్తుతం ఎంపీగా ఉన్న పార్టీ సీనియర్ అభిషేక్ మనుసింఘ్వినే కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక కేసుల విషయంలో ఆయన అవసరం చాలా ఉన్నట్టు చెబుతున్నారు. పైగా హైకమాండ్‌కు ఆయన చాలా దగ్గర వ్యక్తి. అందుకే సింఘ్విని కొనసాగించేందుకు ఢిల్లీ పెద్దలు కూడా సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో ఎన్నిక జరిగే రెండిటిలో ఇక ఒక సీటే మిగులుతుంది. దాని కోసం రేస్‌లో చాలామందే ఉన్నారు. మొత్తానికి రాజ్య సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ లో రేసు మొదలైంది. టికెట్ ఎవరిని వరిస్తుంది. అధిష్టానం మనసులో ఎవరున్నారు అనేది చూడాలి. గతంలో ఎమ్మెల్యే సీటు బదులు చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఇస్తామని మాట ఇచ్చారు. మాట ప్రకారం ఆ సీటు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి ఇస్తే బాగుంటుంది. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం తిర్మలాపురం గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అనేక సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. చిన్నారెడ్డి హైస్కూలు వరకు వనపర్తిలో విద్యనభ్యసించారు. నాయకుడిగా మూడు సార్లు ఎమ్మెల్యే, పిసిసి ఉపాధ్యక్షుడు, ఏఐసిసి కార్యదర్శి పని చేశారు.విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘం నాయకుడిగా ఉన్నారు. హైదరాబాదులో బిఎస్సీ (అగ్రికల్చర్) అభ్యసిస్తున్నప్పుడే ఎన్.ఎస్.యు.ఐ.నాయకుడిగా, తర్వాత రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. అప్పుడే రాజకీయాలపై దృష్టిపెట్టి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1985లో తొలిసారి కాంగ్రెస్ తరపున వనపర్తి నుంచి పోటీచేసి ఓడిపోయారు. 1989లో బాలకృష్ణయ్యపై విజయం సాధించి తొలిసారి శాసనసభలో ప్రవేశించారు. 1994లో మూడవసారి పోటీచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రావుల చంద్రశేఖర్ చేతిలో పరాజయం పొందినారు. ఆ తర్వాత 1999, 2004లలో వనపర్తి నుంచి వరుస విజయాలు సాధించారు. 2009లో వరసగా 6వ సారి వనపర్తి నుంచి పోటీచేశారు కాని విజయం లభించలేదు. మొత్తంపై 3 సార్లు విజయం, మరో 3 సార్లు పరాజయం పొందినారు. ప్రభుత్వ విప్ గా పనిచేశారు. 2004లో విజయం సాధించిన పిమ్మట వైఎస్సార్ మంత్రివర్గంలో స్థానం కూడా లభించింది. పబ్లిక్ అక్కౌంట్స్ కమిటి చైర్మెన్ గా కూడా పనిచేశారు. 2013, జూన్ 9న జి. చిన్నారెడ్డికి పిసిసి ఉపాధ్యక్ష పదవి లభించింది. జూన్ 16, 2013న ఏఐసిసి కార్యదర్శి పదవిలో నియమించబడ్డారు. జిల్లా నుంచి ఈ పదవి పొందిన రెండవ నాయకుడు చిన్నారెడ్డి.తెలంగాణ కాంగ్రెస్లో సీనియర్ నేత, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘానికి ఉపాధ్యక్షుడుగా నియమితులయ్యారు. 1977 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వనపర్తి నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2007-09 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు వనపర్తి నుంచి పోటీ చేసేందుకు టికెట్ ఇచ్చింది కానీ చివరి నిమిషంలో ప్రస్తుత ఎమ్మెల్యే మేఘరెడ్డికి వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సముచిత పదవి, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారం 40 ఏళ్లు పైగా కాంగ్రెస్లో పనిచేసిన నికార్సైన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,అవినీతి మచ్చలేని ప్రజా నాయకుడిగా ఇప్పటికి చురుగ్గా యువకుడిలాగా ప్రజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రజా సేవే తన లక్ష్యంగా ప్రజావాణిలో ముందు ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తున్నాడు. నమ్మిన వారికి వెన్నంటే ఉండి గెలిపించుకునే నాయకులు, దేశ రాజకీయాలలోనే జిల్లెల చిన్నారెడ్డి అంటే ఒక ప్రత్యేక గుర్తింపు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు కల్పించి సుమిచిత స్థానం కల్పించాలని రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఇందిరాభవన్ లో ఖర్గేతో చిన్నారెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో వనపర్తి నియోజకవర్గం నుంచి పార్టీ బీ ఫారంను వెనక్కి ఇచ్చే సందర్భంలో రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.






## సింగరేణి మండలంలో క్షుద్ర పూజల కలకలం

- చల్లుతుండగా పట్టివేత
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





**టీ మీడియా,ఫిబ్రవరి22,సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పాటిమీదగుంపు గ్రామంలో క్షుద్ర పూజల పేరుతో ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలోని పలు వీధుల్లో ఇళ్ల ముందు, కూడళ్ల వద్ద ఆవాలు,నువ్వుల గింజలు చల్లుతున్న అనుమానాస్పద మహిళను స్థానిక యువకులు గమనించి అడ్డుకున్నారు. వారిని వెంటనే పట్టుకుని గ్రామ పెద్దల సమక్షంలో ప్రశ్నించగా తగిన సమాధానం ఇవ్వలేకపోయినట్లు సమాచారం.ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు వ్యాపించాయి. చిన్నారులు, మహిళలు భయపడుతూ ఇళ్ల లోనుంచి బయటకు రావడానికి కూడా సంకోచించిన పరిస్థితి నెలకొంది. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ క్షుద్ర పూజల , వీధుల్లో ఆవాలు చల్లడం వెనక ప్రజా ప్రతినిధి భర్త ఉన్నారని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ క్షుద్ర పూజల పేరుతో గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.యువకులు పట్టుకున్న మహిళను కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి ఫిర్యాదు చేసినట్టు సమాచారం

## విద్యార్థి ఆత్మహత్యాయత్నం



**టీ మీడియా ,ఫిబ్రవరి 22,మేడ్చల్ :** శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ) హాస్టల్‌లో 7వ తరగతి విద్యార్థి శ్రీనాథ్ ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆదివారం హాస్టల్ గదిలో విద్యార్థి ఎస్ శ్రీనాథ్ ఉరివేసుకున్న స్థితిలో కనిపించగా, తోటి విద్యార్థులు వెంటనే సిబ్బందికి సమాచారం అందించారు.దీంతో సిబ్బంది అక్కడికి చేరుకుని అతన్ని అత్యవసర చికిత్స కోసం కొంపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన శ్రీనాథ్ గత సంవత్సరం ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ నుంచి హకీంపేటకు బదిలీ అయ్యారు .విషయం తెలుసుకున్న రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి హుటాహుటినా ఆసుపత్రికి చేరుకుని డాక్టర్లతో , విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థి చికిత్సకు ఎంతటి ఖర్చు అయిన ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు.

## సముద్రంలో అల్పపీడనం

### తెలంగాణలో వర్షాలు!



**టీ మీడియా ఫిబ్రవరి 22,హైదరాబాద్ బ్యూరో:**

అల్పపీడన ప్రభావంతో ఫిబ్రవరి 22, 23, 24 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, భారీ వర్షాల ముప్పు లేదని, అక్కడక్కడ చినుకులు పడే అవకాశం మాత్రమే ఉందని అధికారులు స్పష్టం చేశారు. కానీ, ఈ ఏడాది ఫిబ్రవరి మూడో వారం నుంచే ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి. శుక్రవారం నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే ఎక్కువగానే ఉన్నాయి. ఆదిలాబాద్‌లో 35.8 డిగ్రీలు, ఖమ్మంలో 35.4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రం నుంచి తేమగాలులు అల్పపీడన ప్రాంతం వైపు వీస్తుండటంతో వేడి గాలుల ప్రభావం పెరిగింది. మెదక్ జిల్లా మినహా రాష్ట్రవ్యాప్తంగా మిగతా ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. గాలిలో తేమ శాతం 35 నుంచి 42 శాతం మధ్య ఉండటంతో ఉక్కపోత కూడా తోడవుతోంది.



## శ్రీవారి భక్తులకు అదిరిపోయే న్యూస్

## ఇక నుంచి నేరుగా వెళ్లొచ్చు

**టీ మీడియా ,ఫిబ్రవరి 22,తిరుమల:**

శ్రీవెంకటేశ్వరస్వామిని నిత్యం లక్షలాది మంది దర్శించుకుంటూ ఉంటారు. ఎప్పుడూ భక్తులతో శ్రీవారి ఆలయం, మాడవీధులు కళకళలాడుతూ ఉంటాయి. కొండపైకి శ్రీవారి దర్శనం కోసం లక్షల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఇక తిరుపతికి బస్సు, రైలు, విమాన మర్గాల ద్వారా దేశంలోని నలుమూలల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. తిరుపతికి చేరుకున్న ఇక్కడ నుంచి బస్సులు, వెహికల్స్ ద్వారా రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకుంటారు. ఇప్పటికే తిరుపతికి అనేక రైళ్లు నడస్తోండగా.. విమాన సర్వీసులు కూడా అందుబాటులో ఉంటాయి. ఇక ఇక్కడ నుంచి బస్సులు వివిధ నగరాలకు సర్వీసులు అందిస్తున్నాయి. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి భక్తుల కోసం మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. రానున్న రోజుల్లో వీటిని ప్రవేశపెట్టనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.

తిరుపతి నుంచే నేరుగా ఆదివారం మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌తో కలిసి శ్రీకాళహస్తిని రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు రామ్మోహన్ నాయుడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తిరుపతి నుంచి దేశంలోని వివిధ ఆధ్యాత్మిక ప్రదేశాలకు భక్తులు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను త్వరలో ప్రవేశపెడతామని అన్నారు. ఇక్కడ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, దీంతో విదేశీ విమాన సర్వీసులు రేణిగుంటకు వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రేణిగుంట నుంచి గల్ఫ్ దేశాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విమానయానశాఖకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

**తిరుమల శ్రీవారి భక్తులకు ఊరట**

తిరుమలను దర్శించుకున్న తర్వాత భక్తులు వేరే ఆధ్యాత్మిక ప్రదేశాలను కూడా దర్శించుకుంటూ ఉంటారు. ప్రముఖ ప్రదేశాలకు విమాన సర్వీసులు నేరుగా అందుబాటులోకి రావడం వల్ల తక్కువ సమయంలో ఆయా ప్రాంతాలకు చేరుకోవచ్చు. దీని వల్ల ప్రయాణ సమయం కూడా తగ్గుతుందని చెప్పవచ్చు.